# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVII | NOVEMBER 2022 | NO. 12




**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- కీర్తనలు 77 : 1-11**

1. నేను ఎలుగెత్తి దేవునికి మొఱ్ఱపెట్టుదును ఆయనకు మనవి చేయుదును దేవుడు నాకు చెవియొగ్గువరకు నేను ఎలుగెత్తి ఆయనకు మనవి చేయుదును
2. నా ఆపత్కాలమందు నేను ప్రభువును వెదకితిని రాత్రివేళ నా చెయ్యి వెనుకకు తీయకుండ చాప బడియున్నది. నా ప్రాణము ఓదార్పు పొందనొల్లక యున్నది.
3. దేవుని జ్ఞాపకము చేసికొనునప్పుడు నేను నిట్టూర్పు విడుచుచున్నాను నేను ధ్యానించునప్పుడు నా ఆత్మ క్రుంగిపోవుచున్నది.
4. నీవు నా కన్నులు మూతపడనీయవు. నేను కలవరపడుచు మాటలాడలేక యున్నాను.
5. తొల్లిటి దినములను, పూర్వ కాల సంవత్సరములను నేను మనస్సునకు తెచ్చుకొందును.
6. నేను పాడిన పాట రాత్రియందు జ్ఞాపకము చేసికొందును హృదయమున ధ్యానించుకొందును. దేవా, నా ఆత్మ నీ తీర్పు మార్గము శ్రద్ధగా వెదకెను.
7. ప్రభువు నిత్యము విడనాడునా? ఆయన ఇకనెన్నడును కటాక్షింపడా?
8. ఆయన కృప ఎన్నటికి లేకుండ మానిపోయెనా? ఆయన సెలవిచ్చిన మాట తరతరములకు తప్పి పోయెనా?
9. దేవుడు కటాక్షింపమానెనా? ఆయన కోపించి వాత్సల్యత చూపకుండునా?
10. అందుకు నేనీలాగు అనుకొనుచున్నాను మహోన్నతుని దక్షిణహస్తము మార్పు నొందెననుకొనుటకు నాకు కలిగిన శ్రమయే కారణము
11. యెహోవా చేసిన కార్యములను, పూర్వము జరిగిన నీ ఆశ్చర్యకార్యములను నేను మనస్సునకు తెచ్చుకొందును

# THE LORD WILL BLESS YOU ALSO!

# ప్రభువు మిమ్ములను కూడ ఆశీర్వదించును!

**క్రింద దాగియున్న అగాధజలముల దీవెనలతోను స్తనముల దీవెనలతోను గర్భముల దీవెనలతోను నిన్ను దీవించు సర్వశక్తుని దీవెనవలనను అతని బాహుబలము దిట్టపరచబడును (ఆదికాండము 49 : 25).**



ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల 54వ వార్షికోత్సవ సందర్భముగా పాస్టర్ యస్. అబ్రాహాము గారి ఇవ్వబడిన ప్రభువు వర్తమానము.

ఆదికాండము 49 నందు, తాను మరణించకమునుపు తన 12 మంది కుమారులకు మన పితరుడైన యాకోబు ద్వారా ఇవ్వబడిన ఆశీర్వాదములను ప్రభువు బయలుపరచాడు.

యోసేపు అను పేరునకు ఫలించెడి కొమ్మ అని అర్థము. పైన చెప్పబడిన వచనము ఆదికాండము 49 : 25. యోసేపునకు ఇవ్వబడిన ఆశీర్వాదము. ఈ ఆశీర్వాదములో మనము 4 రకములైన ఆశీర్వాదములను చూడగలము.

1. పరలోకమునుండి ఆశీర్వాదములు
2. అగాధజలముల దీవెనలు
3. తన పిల్లలకు స్తన్యమిచ్చు తల్లికి సంబంధించిన దీవెనలు
4. తల్లి గర్భమునకు సంబంధించిన దీవెనలు, అనేక తరములను కలుగజేయు సామర్థ్యము కలిగిన గర్భము, శిశువునకు జన్మనిచ్చు సమయములో తల్లి గొప్ప బాధను అనుభవించు నప్పటికి.

## 1. పరలోకపు దీవెనలు!

పరలోకమునుండి వచ్చు దీవెనలు ఎంతో శ్రేష్ఠమైనవి. ప్రతి దేవుని బిడ్డ ఈ దీవెనను పొందుకోవాలి. మన పితరుడైన ఇస్సాకు తన కుమారుడిని దీవించినప్పుడు అతడు మొదట పరలోకపు దీవెనలను ఇచ్చాడు. ఆకాశపు మంచును భూసారమును విస్తారమైన ధాన్యమును ద్రాక్షారసమును దేవుడు నీకనుగ్రహించుగాక (ఆదికాండము 27 : 28). ఈ దీవెన ప్రకారముగా ప్రభువైన దేవుడు ఇస్సాకు చెప్పిన ప్రతిదానిని యాకోబునకు ఇచ్చాడు. ఆదికాండము 1 : 1నందు మనము ఈ విధముగా చదువుదుము, ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. కావున మొదట ఆకాశము సృజించబడినట్లు బైబిల్ తెలియజేస్తుంది.

...... తరువాయి భాగము 3వ పేజిలో

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...

(ECHO GROUP)





**యెహోవా నీమీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయును గాక (సంఖ్యాకాండము 6 : 26).**

క్రీస్తుయేసునందు ప్రియమైన స్నేహితులకు,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు ఆశ్చర్యకరమైన నామములో ప్రేమతో మీకు మేము శుభములు తెలియజేయుచున్నాము.

విస్తారమైన దేవుని కృపచేత 2022వ సంవత్సరము ముగింపు వేగముగా సమీపించుచున్నది. లోకమంతట ఉన్నటువంటి ప్రజలు యేసుక్రీస్తు యొక్క పుట్టుకను మరియు 2023వ సంవత్సరమును పండుగలా జరుపుకొనుటకు వారిని వారు సిద్ధపరచుకొనుచున్నారు. ఆత్మీయులైన ప్రజలుగా, మనము ఈ దినములను ఆత్మ సంబంధమైన మార్గములలో ఉపయోగించుకొనవలసియున్నది.

నాణెమునకు ప్రార్థన మరియు పరిచర్య అనునవి రెండు భాగములవంటివి. అనేకమంది ప్రజలు దేవుని పరిచర్యలో తీరికలేకుండ ఉంటు వారి ప్రార్థనా కార్యక్రమమును మరచిపోవుచు ఉంటారు. ఇది ఆత్మసంబంధముగా అలసట చెందుటకు మరియు విశ్వాసములో క్షీణించునట్లు చేస్తుంది.

ఈ ఉదయకాలపువేళ మీతో పంచుకొనుటకు దేవుని సహాయముచేత నేను వ్రాసిన ఆలోచనను క్రింద క్లుప్తముగా తెలియజేయుచున్నాను.

ప్రజల మధ్య సహవాసము కొన్నిసార్లు కొంత చేదు అనుభవమును తీసుకొనివస్తుంది. మనము పరిపూర్ణులము కాము అయితే పరిపూర్ణతవైపునకు మనము ప్రతిదినము రూపాంతరము చెందవలసినవారమై యున్నాము. దేవుడు మనలను శుద్ధీకరించుటకు మరియు మార్పుచెందుటకు ప్రజలను ఉపయోగించుకుంటాడు ఇది మనము పరిశుద్ధాత్ముడికి లోబడినప్పుడు జరుగుతుంది. అయితే ఎల్లప్పుడు ప్రార్థన చేయు ప్రజలు ఉగ్రతకు మరియు సందేహమునకు ఏ మాత్రము చోటు ఇవ్వరు.

ప్రార్థన లేమి కారణముచేతనే గొడవలు మరియు పోట్లాటలు చోటుచేసుకొనుచున్నాయి. ప్రార్థన లేని వ్యక్తి రెండు విషయాలలో ఒక దానికి మూలకారకుడైయుంటాడు, అనగా కలహము లేక విశ్వాసఘాతుకము. సహవాసములో ఇబ్బందులు మరియు సవాళ్లు ఎదురవునని పౌలుగారు చాలా స్పష్టముగా ఎరిగినవాడై, పురుషులు ఎడతెగక ప్రార్థన చేయాలని సంఘమునకు కఠినమైన చట్టమును సిద్ధపరచాడు. ఈ విషయమును చూచుటకు తిమోతికి బాధ్యత ఇవ్వబడినది. అపొస్తలులు ప్రారంభ సంఘములో ప్రార్థన కొరకు తక్కువ సమయమును గడుపుచు దేవుని పనిని చేయుచున్నప్పుడు, వారు ఇబ్బందిని అసంతృప్తిని మరియు కలపము అనునవి ప్రారంభము కావడమును చూశారు. వారు కారణమును వెంటనే కనుగొన్నారు అదేమనగా ప్రార్థన లేమి. ప్రార్థన విషయములో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకొన్నప్పుడు, మరల సహవాసము యొక్క మాధుర్యము కొనసాగినది (అపొస్తలుల కార్యములు 6 : 4).



*Key Leaders of our ministry in Chennai*

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

CHIEF EDITOR
Angeline Selvakumari Henry, M.A., M.Ed.
MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
ADMINISTRATION
Bro. N. Prakasam, M.A., General Manager
EDITORIAL BOARD
Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran
Dr. A. Richard Samuel, M.A., Ph.D.

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

CORE LEADERS
Bro. K. Puratchivendan
Bro. A. Edward Durai
Bro. A. Alvin
Bro. K. Abraham
Sis. Dhanalakshmi Chinnaiah

E.mail ID
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

ప్రార్థనలో విఫలమైనప్పుడు, పరిశుద్ధముగా జీవించడములో విఫలత చెందుదుము. అన్ని విధములైన పాపములు లోన ప్రవేశిస్తాయి- శరీరాశ, నేత్రాశ మరియు జీవపుడంబము మరియు వ్యక్తిగత రక్షణకు అపాయమును కలుగజేసి విస్తారముగా క్రీస్తు సంఘమునకు కూడ అపాయము కలుగజేయును. సంతృప్తి ఎంతమాత్రము ఉండదు. ఫిర్యాదుచేయడము, గొణగడము, తప్పును కనుగొనడము, విమర్శ మరియు శిక్ష అనునవి పెరుగును. ప్రార్థన లేమి కారణముచేత ఈ చేదు ఫలములు ఉత్తత్తి అగును. బాధకరమైన ముగింపునకు సందేహము దారిని చూపించును. ప్రజలు ప్రార్థనలో గడపనప్పుడు ఇవన్నియు సంభవించును. ప్రార్థన లేమి కారణముచేత సహవాసము విఫలత చెందుతుంది. ప్రార్థన అనునది ఆత్మ ఫలమును ఉత్పత్తి చేయు జీవరక్తమై యున్నది.

మా ముఖ్య నాయకులకు ప్రత్యేక కార్యక్రమము

చెన్నైలోని మా పరిచర్యయొక్క ముఖ్య నాయకులు ప్రత్యేకముగా సహవాసము మరియు ప్రార్థనలో సమయమును గడుపుట కొరకు సెప్టెంబర్ 2022 12 వతేదిన సాయంకాలము 5 గంటల నుండి కూడుకున్నారు. దేవుడు దానిని దీవించాడు. సహోదరులారా, మా కొరకు ప్రార్థించండి ( 1 థెస్సలోనిక). దేవుడు మిమ్ములను దీవించునుగాక.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
(+91) 98412 71858 / 98410 71858, E.mail : samselvaraj333@gmail.com


1వ పేజి తరువాయి భాగము

దేవుడు ఆకాశములకు గొప్ప ప్రాదాన్యతను ఇచ్చాడు. దేవుడు అతనికిచ్చిన వాగ్దానమును గురించి అబ్రాహాము సందేహించినప్పుడు, ప్రభువు అతనిని బయటకు తీసుకొనిపోయి ఆకాశమువైపునకు చూచుటకు కోరుకున్నాడు.

మరియు ఆయన వెలుపలికి అతని



తీసికొని వచ్చి నీవు ఆకాశమువైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి నీ సంతానము ఆలాగవునని చెప్పెను ఆదికాండము 15 : 5. ఈ లోక జీవితములో మనము అలసి పోయినప్పుడు, మన బాధలు సంతోషముగా మార్పు చెందుతాయి ఏలయనగా దేవుడు మనకు పరలోకపు ఆశీర్వాదములను అనుగ్రహిస్తాడు. ఒక బాలుడు యేసుక్రీస్తు దగ్గరకు వచ్చాడు. అతని దగ్గర 5 రొట్టెలు మరియు రెండు చిన్న చేపలు ఉన్నాయి. ఆ ఆహారము



ప్రభువైన యేసుక్రీస్తు చేతులలోనికి వచ్చినప్పుడు, అవి 5000 మంది ప్రజల ఆకలిని తీర్చాయి. అనేకుల ఆకలిని ఆ చిన్న బాలుడి యొక్క ఆహారము ఏ విధముగా తీర్చగలిగినది? ఏ విధముగా ఈ ఆశ్చర్యకార్యము జరిగినది? యేసుక్రీస్తు ఆ ఆహారమును తీసుకొని తండ్రియైన దేవునికి స్తుతులు చెల్లించుట ద్వారా పొందిన ఆశీర్వాదము కాదా?

యేసుక్రీస్తు తన పరిచర్యలో పరలోకము వైపు చూచు అలవాటును కలిగియుండెను. పరలోకపు దీవెనలు దేవుడు నివసించు పరలోకపు స్థలము నుండి శక్తిని తీసుకొని వస్తాయి. ఇది పరలోకపు దీవెన యొక్క మహిమ - చిన్న బాలుడికి సరిపోవు ఆహారము వేల సంఖ్యలో ఉన్న ప్రజల ఆకలిని తీసివేసినది.

పరలోకపు మహిమను ప్రత్యక్షపరచు మరొక ఉదాహరణను మనము చూద్దాము. ఒకసారి ప్రజలు చెవిటి మరియు మూగవాడైన మనిషిని యేసుక్రీస్తు దగ్గరకు తీసుకొనివచ్చారు. మార్కు సువార్త 7:33,34నందు మనము ఈ విధముగా చదువుదుము, సమూహములోనుండి ఆయన వానిని ఏకాంతమునకు తోడుకొని పోయి, వాని చెవులలో తన వ్రేళ్లుపెట్టి, ఉమ్మివేసి, వాని నాలుక ముట్టి ఆకాశమువైపు కన్నులెత్తి నిట్టూర్పు విడిచి ఎప్ఫతా అని వానితో చెప్పెను, ఆ మాటకు తెరవబడుమని అర్థము. లాజరు రోగియైయున్నప్పుడు, వారు అతనిని బాగు చేయుటకు యేసుక్రీస్తును ఆహ్వానించారు. అయితే యేసుక్రీస్తు లాజరు రోగముతో ఉన్నప్పుడు మరియు అతడు చనిపోయినప్పుడు చూడడానికి రాలేదు. ఆయన అతని స్థలమునకు లాజరు చనిపోయిన నాలుగు దినములకు వచ్చాడు. లాజరు యేసుక్రీస్తు యొక్క స్నేహితుడైనప్పటికి, లాజరు శరీరము వాసనకొట్టడము ప్రారంభించిన సమయానికి ఆయన అతని సమాధి దగ్గరకు వచ్చాడు (యోహాను 11 : 39). యెహాను సువార్త 11 :41,42నందు బైబిలు సెలవిచ్చున దేమనగా..... యేసు కన్నులు పైకెత్తి తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడు నా మనవి వినుచున్నావని నేనెరుగుదును.... ఇట్లు పరలోకమునుండి దీవెనలు మరియు శక్తిని పరలోకమునుండి పొందుకున్న తరువాత, ఆయన లాజరూ, బయటికి రమ్మని బిగ్గరగా చెప్పెను యోహాను 11:43. చనిపోయి నాలుగురోజులుగా సమాధిలో ఉండి వాసన కొడుతున్న లాజరు బయటకు వచ్చెను. సమస్య పెద్దదిగా ఉండుట అనేది యేసుక్రీస్తుకు అసలు సమస్యయే కాదు. ఆయన సర్వశక్తుడు మరియు సర్వాధికారిగనుక ఆయన ప్రతి సమస్య కంటే గొప్పవాడు. మన ప్రభువు మరియు దేవుడి యొక్క శక్తిని పరలోకమునుండి తీసుకొని వచ్చు దీవెన ప్రతి సమస్య కన్న గొప్పదై యుంటుంది. అంతేకాకుండ, నిజముగా విశ్వసించువారందరికి అది దేవుని రాజ్యమును అనుగ్రహించును. ఇశ్రాయేలీయులు రెఫీదీములో ఉన్నప్పుడు, వారు త్రాగునీరు విషయమై మోషేతో వాదించారు. ఆ సమయములో మోషే యెహోవాకు మొఱ్ఱ పెట్టుటకు ఆకాశమువైపునకు చూశాడు (నిర్గమ కాండము 17 :1-4). ఆ ఎండిన ప్రదేశములో, ఆశ్చర్యకరమైన రీతిలో పరలోకపు దీవెన దిగివచ్చినది మరియు నీళ్లు బండలోనుండి ప్రవహించెను (నిర్గమ కాండము 17:5,6).

యాకోబు బెయేర్షెబానుండి బయలుదేరి హారాను వైపు వెళ్లుచు గృహములేని వ్యక్తివలె ఒకచోట చేరి ఆ రాత్రి అక్కడ నిలిచిపోయెను. అక్కడ అతనికి పరుపు లేక దిండు అనునది ఏమియు లేకుండెను. అతడు ఒక రాయి తల దిండుగా మలచుకొన్నాడు. తన భవిష్యత్తును ఏమియు ఎరుగకుండ అతడు అక్కడ నిద్రించాడు. జీవితము యొక్క జ్ఞానములో అతడు ప్రారంభ దశలో ఉన్నాడు మరియు అతడు గొప్ప మానసిక ఒత్తిడిలో ఉన్నాడు. అక్కడ అతడు ఒక కలను కనెను....... ఒక నిచ్చెన భూమిమీద నిలువబడియుండెను, దాని కొన ఆకాశము నంటెను, దానిమీద దేవుని దూతలు ఎక్కుచు దిగుచునుండిరి. మరియు యెహోవా దానికి పైగా నిలిచాడు ఆదికాండము 28 : 12,13.

దేవుని సేవకుడు 5,000 మంది కూర్చొన గలిగే సామర్థ్యము కలిగిన ప్రార్థనా మందిరమును నిర్మించాడు. తాను పొదుపు చేసిన డబ్బు మరియు ప్రజలు ఇచ్చిన కానుకలచేత ఆలయమును నిర్మించగలిగాడు. కొన్ని నెలలోనే ఒక గొప్ప తుపాను ఆ ఆలయమును కొట్టినది కావున అది కుప్పకూలి పోయినది. అతడు ఆ ఆలయమును అనేక సమస్యల మధ్యలో నిర్మించిన కారణమున అతడు గొప్ప బాధను అనుభవించాడు అయినప్పటికి అతడు దేవుని స్తుతించాడు దానిని చూచిన అనేకులైన ప్రజలు అతనిని అపహాస్యము చేశారు. ఈ భయంకరమైన పరిస్థితిలో, కొంతమంది ప్రజలు అతని దగ్గరకు వచ్చి అడిగిన దేమనగా, మా సంఘములో మీరు వాక్యమును చెప్పుటకు వస్తారా? అతడు వారి మనవిని అంగీకరించాడు ఏలయనగా అతడు అది తనను ఆదరిస్తుంది అని యోచించాడు. అనేక నెలలు అక్కడ అతడు ప్రకటించు పరిచర్యలో ఉండిపోయాడు. అతడు ఎక్కడ ప్రకటించాడో ఆ ప్రదేశములో ప్రజలు దేవుని మహిమను అనుభవించిన కారణము చేత, వారిలో అనేకులు కార్యక్రమములకు హాజరు కావడము ప్రారంభము చేశారు. అనేకులైన ప్రజలు నూతన జీవమును పొందుకున్నారు. అక్కడ అతడు రెండు లక్షల ప్రజలకు చెప్పుటను ప్రారంభము చేసినప్పుడు, అతడు ప్రభువుయొక్క మెల్లని స్వరమును స్పష్టముగా వినగలిగాడు. గొప్ప ఆనందముతో, అతడు దేవుని స్వరమును వినుచున్నప్పుడు, ప్రభువు అతనితో చెప్పాడు, నీకు 5,000 మంది మాత్రమే కాదు కావలసినది. నేను నీ ప్రార్థన గదిని నాశనము చేశాను ఏలయనగా నేను దానిని లక్షల ప్రజలకొరకు ఉపయోగించుకోవాలి అనుకున్నాను.

ప్రభువు గూడును నాశనము చేశాడు, కావున పక్షి తనంతట తానే ఎగురుటకు ప్రయత్నించును మరియు దాని ఆహారమును అదే సంపాదించు కొనుటకు వేటాడును. యాకోబు తన కలలో ఏ నిచ్చెనను చూశాడు? నిచ్చెన పై భాగమున అతడు ప్రభువును చూశాడు. నిచ్చెన గురించి నేర్చు కొనుటకు, యోహాను సువార్త 1:51వ వచన మునకు వెళదాము మరియు ఆయన మీరు ఆకాశము తెరవబడుటయు, దేవుని దూతలు మనుష్య కుమారునిపైగా ఎక్కుటయును దిగుటయును చూతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. నిచ్చెన యేసుక్రీస్తుయే. యేసుక్రీస్తు నిచ్చెన అనగా ఆయన ద్వారానే మన ప్రార్థనలు దేవుని దగ్గరకు చేరుతాయి మరియు ఆయననుండి జవాబులు మనకు వస్తాయి. ఆయన తలయు తలవెంట్రుకలును తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళముగా ఉండెను. ఆయన నేత్రములు అగ్ని జ్వాలవలె ఉండెను, ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరంజితో సమానమై యుండెను........ ఆయన తన కుడి చేత ఏడు నక్షత్రములు పట్టుకొనియుండెను ప్రకటన... 1:14-16. యేసుక్రీస్తు ఎవరి ముఖమైతే మహా తేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యునివలె ఉన్నదో అది మనకొరకు నిచ్చెనగా మార్పు చెందును మరియు ఆయన ఎల్లప్పుడు మనతో ఉండి మనలను కాపాడుచు ఎప్పటికిని మరచిపోని వాడుగా ఉన్నాడు. యోబు 9 : 11 నందు మనము ఈ విధముగా చదువుదుము. ఇదిగో ఆయన నా సమీపమున గడచిపోవుచున్నాడుగాని నేనాయనను కనుగొనలేను నా చేరువను పోవుచున్నాడు గాని ఆయన నాకు కనబడడు. ఆయన మనతో నివసించుచున్నప్పుడు, ఆయన మనకు ఆశీర్వాదములను ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నాడు దానిని గ్రహించుటలో మనము విఫలమగు చున్నాము.

## 2. భూలోకపు దీవెనలు!



పరలోకపు ఆశీర్వాదములు మనము పొందుకున్నప్పుడు, ఆయన వాటితో పాటు భూలోకపు ఆశీర్వాదములను కూడ పొందుకుంటాము. భూలోకపు ఆశీర్వాదములు ఎంతో ప్రాముఖ్యమైనవి. మరియు ఆయన సీనాయి కొండమీద మోషేతో మాటలాడుట చాలించిన తరువాత ఆయన తన శాసనములుగల రెండు పలకలను, అనగా దేవుని వ్రేలితో వ్రాయబడిన రాతి పలకలను అతనికిచ్చెను నిర్గమకాండము 31 : 18. పరలోకపు ఆశీర్వాదములను మోషే పొందుకున్న తరువాత, అతడు రాతిపలకలమీద వ్రాయబడిన దేవుని ధర్మశాస్త్రమును తీసుకొనివచ్చాడు, సీనాయి పర్వతము నుండి ఇది భూలోకపు దీవెన. ఈ భూలోకపు దీవెన ప్రజలను నడిపించుటకు, ప్రజలకు మార్గమును చూపించుటకు మరియు కుటుంబమునకు సహాయ ముగా అక్కఅ కలిగియున్నది. పర్వతముమీదనుండి మోషే రావడము ఆలస్యమైన కారణముచేత ప్రజలు అహరోను దగ్గరకు వచ్చి బంగారు దూడను చేయమని కోరారు అహరోను దానిని చేసిన తరువాత ప్రజలు దానిని ఆరాధించారు. మోషే దానిని చూచినప్పుడు, అతడు ఎంతగానో బాధపడ్డాడు మరియు ఎంతో కోపపడ్డాడు, అతడు తన చేతిలో ఉన్న రాతి పలకలను క్రింద పడద్రోసి పగులగొట్టాడు. మనము కేవలము పరలోక మరియు ఆత్మసంబంధమైన ఆశీర్వాద ములను పొందుట మాత్రమే సరిపోదు. మనకు భూలోకసంబంధమైన ఆశీర్వాదములు కూడ కావాలి. ఈ ఆశీర్వాదము బాధను, మానసిక ఒత్తిడిని మరియు ఇబ్బందులను తీసివేయును. ఇది కూడ లోకపు ఆశీర్వాదములను పొందుకొనుటకు సహాయపడును. ఈ ఆశీర్వాదము కూడ దేవుని యొద్దనుండి వచ్చును. మనము ఖచ్చితముగా ఈ భూలోకపు ఆశీర్వాదమును పొందుకోవాలి.

...... తరువాయి భాగము 6వ పేజిలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।

माध्यमः हिन्दी

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE (ECHO GROUP)

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ECHO OF HIS CALL ★ Estd.: 1969 ★

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान

सर्टिफिकेट इन थियोलॉजी – 1 साल
डिप्लोमा ऑफ थियोलॉजी – 2 साल

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)



ప్రార్థనా మనవులు

## నవంబర్ 19 2022 నుండి డిశంబర్ 18 2022 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

నవంబర్ 19 : మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల అభివృద్ధిని బట్టి దేవుని స్తుతించుడి.

నవంబర్ 20 : మా ప్రార్థన భాగస్వాములు, చందా భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి.

నవంబర్ 21 : మా ముద్రణాయంత్రములో మా మాసపత్రికను 16 భాషలలో ముద్రించి మరియు ప్రచురించుటకు మరియు మిషన్ ఫీల్డులకు పంపించుటకు సహకరించిన దేవుని స్తుతించుడి.

నవంబర్ 22 : అక్టోబర్ నెలలో మా అక్కఅన్నియు తీర్చినందుకు దేవుని స్తుతించుడి.

నవంబర్ 23 : మా వైద్య పరిచర్యలో దేవుని ఆశ్చర్యకార్యములను బట్టి దేవుని స్తుతించుడి.

నవంబర్ 24 : మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములు మరియు దానియొక్క విశ్వాసులను బట్టి దేవుని స్తుతించుడి.

నవంబర్ 25 : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బందిని బట్టి దేవుని స్తుతించుడి.

నవంబర్ 26 : పలురకములైన పరిచర్యల ద్వార సువార్తను ప్రకటించాలనే భారము కలిగియున్న మా సీనియర్ పాస్టర్ యొక్క సమర్పణను బట్టి దేవుని స్తుతించుడి.

నవంబర్ 27 : మా సంఘమును నూతన విశ్వాసులతో ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

నవంబర్ 28 : మా సంస్థను నూతన ఉద్యోగులతో ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

నవంబర్ 29 : 12-09-2022న నిర్వహించిన నాయకుల సమావేశమును ఆశీర్వదించి -నందుకు ఆయనను స్తుతించుడి

నవంబర్ 30 : 30.09.2022న నిర్వహించిన విశ్వాసుల ప్రార్థన సహవాసమును చేపక్నుండి ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

డిశంబర్ 01 : మా ఉద్యోగులను మరియు వారి కుటుంబములను ఆయన ఆశీర్వదించి -నందుకు దేవుని స్తుతించుడి.

డిశంబర్ 02 : మా ఉపసంపాదకులు మరియు వారి సహకారమును బట్టి దేవుని స్తుతించుడి.

డిశంబర్ 03 : మా ఆదివారపు కార్యక్రమములు మరియు పరిచర్య మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములు మొదలగునవి సువార్త అందని వారికి సువార్తను వినిపింపజేస్తున్నాయి అందును బట్టి దేవుని స్తుతించుడి.

### ప్రార్థించుటకొరకు విషయాలు

డిశంబర్ 04 : అన్ని దేశాల మధ్య ఐక్యత మరియు సమాధానము కొరకు ప్రార్థించుము.

డిశంబర్ 05 : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాల ఉద్యోగస్థులు మరియు విద్యార్థుల కొరకు ప్రార్థించుము.

డిశంబర్ 06 : మా ప్రతిధ్వనించు పిలుపు ఉపసంపాదకులు మరియు వారి కుటుంబముల కొరకు ప్రార్థించుము.

డిశంబర్ 07 : మా ఉద్యోగస్థులు మరియు ముద్రించువారు వారు పనిచేయు సమయములలో క్షేమకరముగా మరియు ఆరోగ్యముగా ఉండునట్లు ప్రార్థించుము.

డిశంబర్ 08 : మా నెహెమ్యా బైబిల్ కళాశాల రెసిడెన్షియల్ విద్యార్థుల యొక్క మంచి ఆరోగ్యము కొరకు ప్రార్థన చేయుము.

డిశంబర్ 09 : ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రికను సింధి, కొంకణి మరియు మణిపురి బాషలలో ప్రచురించు విషయము ప్రార్థించుము.

డిశంబర్ 10 : మా సంస్థకు సరిపోయే ఉద్యోగులను భర్తిచేయు విషయమై ప్రార్థించడము.

డిశంబర్ 11 : ఆత్మహత్య చేసుకొను ఆలోచనను దేవుడు యౌవనస్థులలోనుండి తీసివేయునట్లు ప్రార్థించుము.

డిశంబర్ 12 : మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల సభ్యులందరి ప్రయోజనము కొరకు ప్రార్థించుము.

డిశంబర్ 13 : దేవుడు ఈ నెలలో మా అవసరతలను తీర్చునట్లు ప్రార్థించుము.

డిశంబర్ 14 : మా ప్రతిధ్వనించు పిలుపు యొక్క కో- ఆర్డినేటర్లు మరియు పరిచర్యలోని మా భాగస్వాముల కొరకు ప్రార్థించుము.

డిశంబర్ 15 : మా పరిచర్య విస్తరించడము మరియు ప్రపంచ వ్యాప్తముగా సువార్తను వ్యాపింపజేయు విషయమై ప్రార్థించండి.

డిశంబర్ 16 : ప్రపంచమంతట ఉన్న స్త్రీలు మరియు పిల్లల రక్షణ కొరకు ప్రార్థించుము.

డిశంబర్ 17 : తన జీవిత చరిత్రను వ్రాయుచున్న మా సీనియర్ పాస్టర్ యొక్క సఫలత కొరకు ప్రార్థించుము.

డిశంబర్ 18 : సమస్త విధములైన కీడులనుండి దేవుడు మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను కాపాడునట్లు ప్రార్థించుము.

4వ పేజి తరువాయి భాగము..

ఈ ఆశీర్వాదమును మనము మన ప్రజలకు, మన పిల్లలకు మరియు మన కుటుంబమునకు ఉపయోగించవచ్చును మరియు వారిని నడిపించ వచ్చును. ఈ ఆశీర్వాదమును పొందుకొనని కారణముచేత అనేక కుటుంబములు గొప్ప ఇబ్బందిలో చిక్కబడిపోయాయి. పరలోకపు ఆశీర్వాదమే చాలు అనుకొని అనేకమంది ప్రజలు భూలోకపు ఆశీర్వాదములను తిరస్కరిస్తు దేవుడు వారికిచ్చిన వాటిని పాడుచేయుచున్నారు. కాబట్టి, వారు బాధలో నివసించుచున్నారు.

యోబు ఒక రోజులోనే తన భూలోకపు ఆశీర్వాదములన్నిటిని పోగొట్టుకున్నాడు. అతడు 7,000 గొఱ్ఱెలు, 3,000 ఒంటెలు, 500 జతల ఎడ్లు, 500 ఆడు గాడిదలు, తన స్వంత కూమారులు మరియు కుమార్తెలను మరియు దాసులను అదే రోజున పోగొట్టుకున్నాడు. తాను పోగొట్టుకొని నదానికంటే రెండంతలు ఎక్కువగా ప్రభువైన దేవుడు తనకు తిరిగి ఇవ్వగలడని యోబు ఎరిగాడు. ఆయన తనను ఎప్పుడు మరచిపోడని విశ్వసించాడు. సాతాను చేత పొందు శ్రమలకాలమున మనము భూలోకపు ఆశీర్వాదమును పోగొట్టుకున్నప్పటికి దేవుడు రెండంతలుగా ఇచ్చుటకు శక్తి కలిగినవాడు. ..... ఇత్తడి తలువులను వగులగొట్టెదను ఇనుపగడియలను విడగొట్టెదను....అంధకార స్థల ములలో ఉంచబడిన నిధులను రహస్య స్థలము లలోని మరుగైన ధనమును నీ కిచ్చెదను... నీవు నన్ను ఎరుగకుండినప్పటికిని నీకు బిరుదులిచ్చితిని (యెషయా 45 : 2-4).

మరియు యెహోవా మోషేతే మొదటి పలకల వంటి మరి రెండు రాతిపలకలను చెక్కుము. నీవు వగుల గొట్టిన మొదటి పలకలమీదనున్న వాక్యములను నేను ఈ పలకలమీద వ్రాసెదను నిర్గమకాండము 34:1.

నీవు దేవుని వాగ్దానము లేక భూలోకపు ఆశీర్వాదమును పగులగొట్టినట్లయితే, దానిని ఆయన తిరిగి ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నట్లుగా దయచేసి అర్థము చేసుకొనుము. విశ్వాసముతో కార్యము చేయుము. దేవుడు ఖచ్చితముగా మీ అక్కఱలను తీర్చును.

## 3. స్తనముల యొక్క ఆశీర్వాదములు!

పిల్లలను పెంచు తల్లికి సంబంధించినవి ఈ స్తనముల ఆశీర్వాదములు. యోసేపు స్తనముల ఆశీర్వాదములను మరియు గర్భ ఆశీర్వాద ములను సంపాదించుకున్నాడు. 2 రాజులు 4:13నందు బహుగా గౌరవించబడిన షూనేము పట్టణమునకు చెందిన స్త్రీని గురించి మనము చదువుదుము. ఆమెకు దేవుని సేవకులకు సేవచేయు అలవాటును



కలిగియున్నది. ఆమె మేడగదిని కట్టి సేవకులు అక్కడ నివసించునట్లుగా ఏర్పాట్లు చేసినది. ఆమె వారి అక్కఱలన్నిటిని తీర్చినది, ..... నీవు ఇంత శ్రద్ధా భక్తులు మాయందు కనుపరచితివి నీకు నేనేమి చేయవలెను? అని ఎలీషా అడిగాడు. 2 రాజులు 4:13 దీని నుండి మనము గ్రహించునదేమనగా ఆమె దేవుని సేవకులను చాలా చక్కగా చూసుకొన్నది. యేసుక్రీస్తు తన శిష్యులతో, మీరు క్రీస్తువారని నా పేరట మీకు గిన్నెడు నీళ్లు త్రాగనిచ్చువాడు, తనకు రావలసిన ఫలము పోగొట్టుకొనడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను మార్కు 9 : 41 దేవుని సేవకులకు మీరు చేయు సేవను పరలోకము గుర్తిస్తుంది. దేవుని సేవకులు ఎవరు? వారు మీ ప్రాణాత్మలు చక్కగా ఉండాలని కోరు కొనువారు. మీరు మీ జీవితములో సఫలత చెందాలని వారు ప్రార్థించుదురు. పరలోకములో ఉన్నటువంటి దేవునికి నీగురించి వారు నివేదికను అందించుదురు. యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు కీర్తనలు 23: 1 గొఱ్ఱెలకాపరి చేతిలో ఉన్న కఱ్ఱ లేత ఆకులను గొఱ్ఱెలకు అందించుటకు సహాయము చేయును కావున గొఱ్ఱెలు వాటిని తినగలవు. నేలమీద గడ్డిని గొఱ్ఱెలు తినుట పూర్తి అయిన తరువాత, గొఱ్ఱెలకాపరి చేతిలో ఉన్న కఱ్ఱ చెట్టు మీద ఉన్న లేత ఆకులను క్రిందికి తీసుకొని వచ్చుటకు ఉపయోగపడుతుంది. ఇది స్తనముల యొక్క ఆశీర్వాదమై యున్నది. తన స్తనములనుండి తల్లి ఏ విధముగా తన బిడ్డకు పాలను ఇస్తుందో అదే విధముగా దేవుని సేవకులు ప్రభువు నుండి ఆశీర్వాదములను తీసుకొనివచ్చి వాటిని ప్రజలకు అనుగ్రహించును. ఇట్లు దేవుని సేవకులనుండి స్తనముల ఆశీర్వాదములను మనము ఖచ్చితముగా పొందుకొనవలసినవారమై యున్నాము.

....గాని హన్నాకు పిల్లలు లేకపోయిరి 1 సమూయేలు 1:2.....యెహోవా ఆమెకు సంతులేకుండ చేసి యుండెను 1 సమూయేలు 1:6 ప్రభువే ఆమె గర్భమును మూసివేశాడని ఈ వచనములు తెలియజేస్తున్నాయి. ఆమె ప్రభువునకు ప్రార్థన చేసినది మరియు దేవునితో ఈ విధముగా మ్రొక్కుబడి చేసినది-నీ సేవకురాలనైన నాకు మగ పిల్లను దయచేసినయెడల, వాని తలమీదికి క్షౌరపుకత్తి యెన్నటికి రానియ్యక, వాడు బ్రదుకు దినముల న్నిటను నేను వానిని యెహోవానగు నీకు అప్పగింతును.


# నెహెమ్యా బైబిల్ సాయంకాల కళాశాల,

చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.

మీడియమ్: తమిళ్

ATA Regd. Candidate for Membership NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ★ ECHO OF HIS CALL ★ Estd.: 1969

ECHO OF HIS CALL (ECHO GROUP)

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

## సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

1. గర్భము ధరించడము అనగా దేవుని దర్శనమును అంగీకరించడము- ఇది ఒక్కటే ప్రాముఖ్యమైనది కాదు.

2. కుమారుడు జన్మించాలి- దీని అర్థము ప్రభువు యొక్క దర్శనము పొందుకొనువారమై యుండాలి.

3. తరువాత మీరు కుమారుని పెంచాలి-ఒకసారి ప్రభువు దర్శనమును మీరు పొందుకున్న తరువాత, ఆ దర్శనమును మీరు చాలా జాగ్రత్తగా ఆచరణలో ఉంచవలసినవారై యున్నారు.

క్రొత్తగా జన్మించిన శిశువులను చెత్త కుండీలో పారవేయు కొంతమంది తల్లులవలె దేవుని సేవకులు ఉండకూడదు. సువార్తను ప్రకటించుటచేత ఇతరులలో మనము దేవుని దర్శనమును కలుగజేయగలము. అయితే వారు దానిని పొందుకొనిన తరువాత, వాటిని ఆచరణలో పెట్టకుండ ఊరక వదిలివేయకూడదు. మనము ఆ ఆత్మలను ఆత్మయందు వాక్యమునందు మరియు సత్యము నందు పెంచవలసిన అవసరము ఉన్నది. ఆదికాండము 21:8 నందు అబ్రాహాము యొక్క కుమారుడు పెరిగి పాలు విడిచిపెట్టాడని మనము కనుగొందుము. కుమారుడు పాలు విడచిన తరువాతనే అబ్రాహాము గొప్ప విందును ఇచ్చాడు. సంఘములో ఒక వ్యక్తి దర్శనమును పొందుకున్న తరువాత, దేవుని సేవకులు ఆ వ్యక్తి ఆత్మ సంబంధమైన సత్యమును పొందుకొని మరియు దానిలో పెరుగునట్లు అతనిని నడిపించవలసినవాడై యున్నాడు. పిల్లలు పెరుగుటకు తల్లి తన బిడ్డలకు పాలను ఏ విధముగా ఇస్తుందో అదే విధముగా దేవుని సేవకులు అనగా స్తనముల ఆశీర్వాదములను పొందుకున్న దేవుని సేవకులు పరిశుద్ధాత్ముని శక్తితో నిలువబడి సంఘమునకు దానిని అందించవలసినవారై యున్నారు ఆ విధముగా వారు సంఘము ఆత్మ సంబంధముగా పెరుగునట్లు నడిపించవలసినవారైయున్నారు. దేవుని సంఘము బలముగా కట్టబడాలి... పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు. మత్తయి 16 : 18. దేవుని సంఘములో ఆయన పిల్లలు నాటబడాలి. యెహోవా మందిరములో నాటబడినవారై వారు మన దేవుని ఆవరణములలో వర్ధిల్లుదురు కీర్తనలు 92 : 13.

## 4. గర్భ ఆశీర్వాదములు!

...ఎలీషా ఆ యింట జొచ్చి, బాలుడు మరణమైయుండి తన మంచముమీద పెట్టబడి యుండుట చూచి తానే లోపలికి పోయి వారిద్దరే లోపలనుండగా తలుపువేసి, యెహోవాకు ప్రార్థన చేసి మంచముమీద ఎక్కి బిడ్డ మీద తన్ను చాచుకొని తన నోరు వాని నోటి మీదను తన కండ్లు వాని కండ్లమీదను తన చేతులు వాని చేతులమీదను ఉంచి, బిడ్డమీద పొడుగుగా పండుకొనగా ఆ బిడ్డ వెట్ట పుట్టెను. తాను దిగి యింటిలో ఇవతల నుండి యవతలకు ఒకసారి తిరిగి నడచి, మరల మంచముమీద ఎక్కి వాని మీద పొడుగుగా పండుకొనగా బిడ్డ యేడుమారులు తుమ్మి కండ్లు తెరచెను 2 రాజులు 4 : 32-35

దేవుని సేవకులద్వారా ప్రజలు ఈ ఆశీర్వాదమును కూడ పొందుకొనుచున్నారు. తల్లి వేదనతో కుమారునికి ఏ విధముగా ప్రసవమును ఇస్తుందో, అదే విధముగా దేవుని సేవకులు ఆయన శక్తిని పొందుకొని ఆ శక్తిని సువార్త ద్వార ప్రజలకు అందించవలసిన వారైయున్నారు, ఎదుగుటకు సహాయము చేయువారై యున్నారు ఇతరులను సంఘమునకు తీసుకొనివచ్చు విధముగా సంఘ సభ్యులను ప్రోత్సహించవలసినవారై యున్నారు ఆ విధముగా అనేక సంఘములను స్థాపించవలసిన వారైయున్నారు. ఇందులో దేవుని సేవకుల పాత్ర చాలా ప్రాముఖ్యమైనది. దేవుని నుండి వారు ఏ విధమైన ఆజ్ఞను పొందుకున్నారో దానిని వారు ఖచ్చితముగా పాటిస్తు ప్రజలకు మరియు సంఘానికి నేర్పవలసిన వారైయున్నారు. వారు కూడ దేవుని ఆజ్ఞలను కాపాడవలసినవారైయున్నారు.

మనము ఆయనను సేవించుటకు దేవుని పిలుపును ఎప్పుడైతే పొందుకుంటామో, దానిని మనము అంగీకరించాలి అంతేకాని వెనుకడుగు వేయకూడదు- తోమా, యేసుక్రీస్తుయొక్క శిష్యుడు, తనకు తానుగా భారతదేశమునకు వచ్చాడు. భాష మరియు దేశ సంస్కృతిని గురించి తనకు తెలియకపోయినప్పటికి అతడు రావడమును మనము చూస్తాము. తన విశ్వాసము ద్వార దేవుని శక్తిని బయలుపరచగలిగాడు. అతని సమర్పణతో కూడిన సేవ ద్వార, దేవుని మహిమ బయలుపరచబడినది.

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.


**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in


## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు. ఆదాయపన్ను మినహాయింపుకొరకు మీ ఆధార్ సంఖ్యను మరియు ప్యాన్‌సంఖ్యను మాకు పంపుము.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## దేవుడు సరిపోయినవాడు!

**యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయై యుండదు కీర్తనలు 34 : 10.**

1969వ సంవత్సరమునుండి, అనగా మేము ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు ప్రారంభము చేసినప్పటినుండి, మా పలురకములైన పరిచర్యలకు మేము ఆర్థిక నిధులను అక్కఅగా కలిగియుంటిమి. పనివారికి జీతములు, ముద్రణా కాగితములకు, పోస్టర్ స్టాంపులకు, టెలిఫోన్ చార్జీలకు, విద్యుత్ చార్జీలకు, భవనములకు బాడుగ, రవాణా, దాతృత్వము అను మొదలగువాటికి మేము డబ్బును అవసరత కలిగియుంటిమి.

వ్యక్తిగతముగా మాట్లాడాలంటే, నా ప్రభువైన యేసుక్రీస్తు నాకు చాలును. నేను ఎవరి తలుపును లేక కార్యాలయమును డబ్బును ఆశించి ఇప్పటివరకు తట్టలేదు. నా సంఘసభ్యులను లేక స్నేహితులను కూడ ఆర్థిక సహాయము కొరకు నేను దర్శించలేదు. అయితే ఇప్పటివరకు, నన్ను పిలిచిన నా ప్రభువు నా అక్కఅలన్నిటిని తన సమయములో ఆశ్చర్యరీతిలో తీర్చాడు.

దేని కాలమునందు అది చక్కగా నుండునట్లు సమస్తమును ఆయన నియమించియున్నాడు....ప్రసంగి 3 : 11.

లేమి మరియు కష్టముల కాలములో, భరించుటకు నా కాలము, ప్రార్థించుటకు దేవుడు నన్ను బలవంతపెట్టు సమయము మరియు ప్రార్థనలో దేవునితో చక్కని సంబంధము కలిగియుండు చక్కని సమయము అని ఈ పరిస్థితులను నేను చూచు అలవాటును నేర్చుకున్నాను. ఈ అనుభవముల ద్వారనేను గొప్ప ఆశ్చర్యకార్యములను అనుభవించాను. దేవుడు అనేకులైన నాకు తెలియని ప్రజలను సహాయము చేయుటకు లేపాడు. అనేకసార్లు దేవుడు నన్ను పోషించాడు మరియు నా కుటుంబమును నాకు తెలియని ప్రజల ద్వార పోషించాడు!

1975లో, నేను బాపూజీ ముద్రణాయంత్రము వారికి 300 రూపాయలను చెల్లించవలసియుండెను, ఈ ప్రదేశములోనే మా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక ముద్రించబడేది. నా చేతిలో డబ్బు లేని కారణమున, ఆ డబ్బును చెల్లించుటలో ఆలస్యమయినది. ఒక ప్రత్యేకమైన గురువారమున, ఆ ముద్రణాయంత్రము యొక్క మేనేజర్‌తో నేను చెప్పినదేమనగా- వచ్చే సోమవారము చెల్లిస్తానని చెప్పాను. అయితే ఆ డబ్బును పొందుకొను ఆదాయపు మార్గము నాకు లేకుండెను. నేను ఆ డబ్బును చెల్లించుటలో విఫలమైనట్లయితే, ఆ నెలకు ప్రతిధ్వనించు పిలుపు పత్రికను ప్రచురించు అవకాశము నాకు లేకుండ ఉండేది మరియు ప్రభుత్వమునుండి అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చి యుండేది. నేను నా అక్కఅ గురించి ప్రార్థన చేసి సమాధానమును కలిగియుంటిని. తరువాయి ఆదివారము వరకు నాకు కావలసి డబ్బు నేను కలిగియుండలేదు.

సోమవారము ఉదయము, తపాలా కార్యాలయములోని పెట్టెలో నా మెయిల్‌ను నేను తెరచినప్పుడు నేను నాగలాపురము నుండి ఒక పత్రమును కనుగొన్నాను, నాగలాపురము అనేది ఒక చిన్న గ్రామము ఇది మధురై మరియు టుటికోరిన్ మధ్యలో దక్షిణ భారతదేశమునందు ఉంటుంది. ఆ పత్రములో బ్యాంక్ డి.డి 300 రూపాయలు ఉండెను. ఆ దినమునకు నాకు కావలసిన డబ్బు అదే. ముద్రణాయంత్రమునకు నేను మాట ఇచ్చిన ప్రకారముగా చెల్లించుటకు దేవుడు నన్ను బలపరచాడు. దేవునికి మహిమ కలుగునుగాక!



అనేకసంవత్సరముల తరువాత, నాగలాపురము అనే గ్రామములో ఆ వ్యక్తిని కలువడానికి వెళ్లాను. నేను ఆ వ్యక్తిని కలిసినప్పుడు ఆశ్చర్య పోయాను ఏలయనగా అతడు చెప్పులు కుట్టుకునే ఒక పేదవాడు. అతడు నన్ను చూచి చాలా సంతోషపడ్డాడు. అతడు నాతో, అయ్యా, ఆ ప్రత్యేకమైన గురువారము, నా హృదయముతో ఎవరో ఒకరు మాట్లాడినట్లు నేను భావించాను. ఆ సమయములో ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలకు నేను కలిగియున్నది ఆ మొత్తము మాత్రమే, ఆ డబ్బును పంపించుటకు ఎవరో నన్ను నడిపించారు. కాబట్టి నేను శుక్రవారము ఆ డబ్బును పంపాను మరియు మీరు ఆ డబ్బును సోమవారము పొందుకున్నారు.

ఇట్లు ప్రభువైన యేసుక్రీస్తు నా జీవితములో ఆశ్చర్యకార్యములను చేశాడు. శాశ్వతమైన ఆర్థిక సహకారము మాకు లేనప్పటికి, యేసుక్రీస్తు మాకు తెలియని ఇటువంటి ప్రజల ద్వార మా అక్కఅలన్నియు తీర్చుచున్నారు.

అవును, ఇది నిజముగా కష్టమైనటువంటి మార్గము! అయినప్పటికి, ప్రతిరోజు నేను దేవుని మహిమయొక్క గొప్ప తనమునకు సాక్షిగా ఉంటున్నాను. ప్రభువు నా కాపరి. నాకు లేమి కలుగదు.

యెహోవా నా కాపరి, నాకు లేమి కలుగదు కీర్తనలు 23 : 1

బుద్ధిమంతుడైన వాడు ఈ విషయములను ఆలోచించును.... కీర్తనలు 107 : 43

■ ■ ■

7వ పేజి తరువాయి భాగము.

మందలు మందలుగా ప్రజలు మారుమనస్సు పొందారు. 30 లక్షల మంది మారుమనస్సు పొందారని నివేదిక తెలియజేస్తుంది. వారిలో 7 లక్షల మంది పరిచర్యలో దేవుని కృపచేత ఉన్నారు. ఈ ప్రజలు క్రమముగా పనిచేసినట్లయితే, ఎంతమంది మారుమనస్సు పొంది దేవుని పిల్లలు అగుదురో మనము ఊహించవలసిన వారమై యున్నాము. దీనిని సాధించుటకు, మనము గర్భ ఫలమును అవసరత కలిగియున్నాము. తల్లి తన బిడ్డను వేదనతో కన్నట్లుగా మనము కూడ నిజముగా మరియు పరిచర్యలో మన పిలుపునకు తగిన సమర్పణ కలిగి పనిచేసినట్లయితే అనేకులు మారుమనస్సు పొందునట్లు చేయగలము.

2 రాజులు 4 : 18 కుమారుడిని గురించి మాట్లాడుతుంది. ఈ కుమారుడు పంటకోయువారితో ఉన్నటువంటి తన తండ్రి దగ్గరకు వెళతాడు. కుమారుడు పెద్దవాడై తండ్రికి సేవచేయాలి. అదేవిధముగా, సంఘము లేక దేవుని సేవకులు లేక సంఘ సభ్యులు ఎదిగి, వారు కూడ ఇతరులకు సేవచేయాలి. తన తండ్రి దగ్గరకు పోయి అక్కడ ఉండగా వాడు నా తలపోయెనే నా తలపోయెనే అని తన తండ్రితో చెప్పెను అతడు వానిని ఎత్తుకొని తల్లి యొద్దకు తీసికొని పొమ్మని పని వారిలో ఒకనికి చెప్పెను 2 రాజులు 4 : 19 కుమారుడు అనారోగ్యమునకు గురియైనట్లు, దేవుని సేవకులు మరియు విశ్వాసులు వారి ప్రార్థన జీవితములో, పరిచర్యలో లేక సంఘముగా కూడుకోవడములో సమస్యలు ఎదుర్కొనవచ్చును. మనము ఆ సమస్యలను నిర్లక్ష్యము చేయకూడదు. ఇది వ్యాదివంటిది మనము దానిని నిర్లక్ష్యము చేయకూడదు. మనము నిర్లక్ష్యము చేసినట్లయితే అది ఆత్మసంబంధమైన మరణమునకు దారితీయును. ఈ సంఘటనలో, అది ఈ విధముగానే సంభవించినది. కుమారుడు తల్లియొక్క మోకాళ్లమీదనే చనిపోయాడు. మన పరిచర్యలో మనము ఆత్మసంబంధమైన మరణమును ఎదుర్కొన్నట్లయితే, లేక మన ఆత్మ సంబంధమైన ప్రయత్నములలో, మనము సంఘముగా కూడుకొని మన ప్రభువైన దేవుని దగ్గరకు రావలసిన అవసరము ఉన్నది. తల్లి మాత్రమే కుమారుడిని రక్షించగలదు. మనము సంఘముగా కూడుకొన్నప్పుడు, మన తల్లిలాంటివాడైన ప్రభువే మనలను నిశ్చయముగా రక్షించును. మృతి చెందినవారు దేవుని విషయములో ఏమి చేయలేరు మరియు ఆయన కొరకు వారు ప్రకాశించలేరు.

యెహెజ్కేలు 47 : 3-5 నందు మనము ఈ విధముగా చదువుదుము. ఆ మనుష్యుడు కొలనూలు చేత పట్టుకొని తూర్పు మార్గమున బయలువెళ్లి వెయ్యి మూరలు కొలిచి ఆ నీళ్లగుండ నన్ను నడిపింపగా నీళ్ల చీలమండ లోతుండెను. ఆయన మరి వెయ్యి మూరలు కొలిచి నీళ్లగుండ నన్ను నడిపింపగా నీళ్లు మోకాళ్ల లోతుండెను, ఇంక ఆయన వెయ్యి మూరలు కొలిచి నీళ్ల గుండ నన్ను నడిపింపగా నీళ్లు మొల లోతుండెను. ఆయన ఇంకను వెయ్యి మూరలు కొలువగా నీళ్లు మిక్కిలి లోతై నేను దాటలేనంత నది కనబడెను, దాట వీలులేకుండ ఈదవలసినంత నీరుగల నదియాయెను. ఎందుకు దేవుడు దానిని కొంచెము కొంచెముగా కొలిచాడు? కారణమేమిటనగా, దేవుడు మనకు క్రమముగా ఇచ్చినదానిని మనము చేసినట్లయితే, తరువాయి ఆశీర్వాదము కొలవబడుతుంది మరియు ఇవ్వబడుతుంది. కాబట్టి, దేవుడు ఇక్కడ బయలుపరచునది ఏమనగా, దేవుడు మనకు ఇచ్చుదానిని మనము సరిగ్గా ఉపయోగించినట్లయితే, తరువాయి ఆశీర్వాదము మనకు వస్తుంది. మన సంఘమును మన ము చక్కగా చూసుకొన్నప్పుడు లేక దేవుడు మనకు ఇచ్చిన పరిచర్యను క్రమముగా చేసినప్పుడు, మనము దేవుని యొక్క ఆశీర్వాదములు విస్తారముగా పొందుకొందురు మరియు దానిలో మనము గొప్ప అభివృద్ధిని చూడగలము.

సంఖ్యాకాండము 16:36-38 నందు మనము ఈ విధముగా చదువుదుము. అప్పుడు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను నీవు యాజకుడగు అహరోను కుమారుడైన ఎలియాజరుతో ఇట్లనుము ఆ అగ్ని మధ్యనుండి ఆ ధూపార్తులను ఎత్తుము, అవి ప్రతిష్ఠితమైనవి. ఆ అగ్నిని దూరముగా చల్లుము. పాపము చేసి తమ ప్రాణములకు ముప్పు తెచ్చుకొనిన వీరు ధూపార్తులను తీసికొని బలిపీఠమునకు కప్పుగా వెడల్పయిన రేకులను చేయవలెను. వారు యెహోవా సన్నిధికి వాటిని తెచ్చినందున అవి ప్రతిష్ఠితమైనవి, అవి ఇశ్రాయేలీయులకు ఆనవాలుగా ఉండును.

పెట్టె, దీపస్తంభములు మరియు బలిపీఠము ప్రత్యక్షపు గుడారములో అదే స్థలములో నిలిచియుండును. అయితే ధూపార్తులు యాజకుని చేతిలో నిలిచియుంటాయి మరియు యాజకుడు ఎక్కడికి వెళ్లాడో అక్కడికి అవి వెళ్లాయి. ఇప్పుడు, ధూపార్తులు ఉండకూడని స్థలములో ఉండిపోయాయి. ధూపార్తులు పరిశుద్ధ స్థలమునకు రావాలి, అయితే ఇక్కడ దానిని బయటి ఆవరణములో చూస్తాము. బలిపీఠమును కప్పివేయు విధముగా సుత్తెతో కొట్టబడిన పళ్లెములుగా ధూపార్తులు చేయబడాలని ప్రభువు ఆజ్ఞాపించాడు. మన ఆత్మసంబంధమైన అభివృద్ధి పరలోకము చేరాలి మరియు మధ్యలో ఆగిపోకూడదని మనము గ్రహించాలి. మనము పొందుకున్న కొన్ని ప్రత్యేకమైన ఆత్మసంబంధమైన అనుభవములతోనే మనము సంతృప్తి చెందకూడదు. మనము ఆత్మ సంబంధముగా నిరంతరము ఎదుగాలి మరియు దేవుని సేవించాలి అప్పుడు మనము ఆయన రాజ్యములోనికి ప్రవేశించగలము.

2 రాజులు 4 : 21-35 నందు, చనిపోయిన బాలుడిని తిరిగి లేపుటకు ఒక గాడిద, సేవకుడు, తల్లి, దేవుని సేవకుడు మరియు అతని దాసులు వారి ప్రయత్నము చేసినట్లుగా మనము కనుగొందుము. ఈ ఐదుగురు వ్యక్తులు సువార్తికులు, అపొస్తలులు, ప్రవక్తలు, కాపరులు మరియు ఉపదేశకులు అని మనము పోల్చవచ్చును. గర్భ ఆశీర్వాదములు మనకు ఇచ్చు ప్రాముఖ్యమైన వ్యక్తులు అని వీరిని మనము గ్రహించాలి. దైవజనుడైన ఎలీషా దగ్గరకు వెళ్లుటకు ముగ్గురు వ్యక్తులు ఉపయోగించబడ్డారు. తరువాత నాలుగవ వ్యక్తి గెహాజీ, ఇతడు ప్రవక్తయైన ఎలీషాకు దాసుడు, ఇతడు తన యజమానియైన ఎలీషా కఱ్ఱ ద్వార చనిపోయిన బాలుడిని తిరిగి బ్రతికించుటకు ప్రయత్నించాడు. అతడు బాలుడిని తిరిగి లేపుటలో విఫలత చెందడము వలన, వారు ఎలీషా దగ్గరికి బాలుడిని తీసుకెళ్లారు.

....ఎలీషా ఆ యింట జొచ్చి, బాలుడు మరణమైయుండి తన మంచముమీద పెట్టబడియుండుట చూచి తానే లోపలికి పోయి వారిద్దరే లోపలనుండగా తలుపువేసి, యెహోవాకు ప్రార్థన చేసి మంచముమీద ఎక్కి బిడ్డ మీద తన్ను చాచుకొని తన నోరు వాని నోటి మీదను తన కండ్లు వాని కండ్లమీదను తన చేతులు వాని చేతులమీదను ఉంచి, బిడ్డమీద పొడుగుగా పండుకొనగా ఆ బిడ్డ ఒంటికి వెట్ట పుట్టెను. తాగి దిగి యింటిలో ఇవతల నుండి యవతలకు ఒకసారి తిరిగి నడచి, మరల మంచముమీద ఎక్కి వాని మీద పొడుగుగా పండుకొనగా బిడ్డ యేడుమారులు తుమ్మి కండ్లు తెరచెను 2 రాజులు 4 : 32-35.

బాలుడిని రక్షించుటకు ఎలీషా అనేక పద్ధతులను ప్రయత్నించాడు, అక్కడికి ఇక్కడికి నడచి చివరకు బాలుడిని సజీవునిగా లేపాడు. అతని ప్రయత్నములు బిడ్డకు గొప్ప వేదనతో జన్మనిచ్చు తల్లితో పోల్చవచ్చును.

అదేవిధముగా, దేవుని సేవకులు నొప్పిని భరించవలసినవారైయున్నారు, ఏ విధముగా అంటే తల్లి తన బిడ్డకు వేదనతో జన్మనిచ్చినట్లు. ప్రజల యొక్క ఆత్మ సంబంధమైన జీవితము నాశనము కాకుండునట్లు దేవుని సేవకులు ప్రయాసపడవలసియున్నది.

బాలుడు ఏడు సార్లు తుమ్మినప్పుడు బాలుని యొక్క ఊపిరి పీల్చుకొనే వ్యవస్థలో అడ్డముగా ఉన్నటువంటి దుమ్ము తొలగించబడుతుంది. దేవుని సేవకులు కూడ కష్టపడి పనిచేయుటలో అలసత్వము వహించకూడదు, కష్టపడాలి గర్భము యొక్క ఆశీర్వాదములను ప్రజలకు పూర్తిగా అందించవలసివారైయున్నారు.

************

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

**ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము**

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### 2. Bank : ICICI Bank

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-  జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 7th NOVEMBER, 2022
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

***JESUS LOVES YOU!***

To

*GOD BLESS YOU!*

Owned and published by S. Sam Selva Raj from New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by him at Echo of His Call Printers, New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: S. Sam Selva Raj.